www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 5 ఆగస్టు 2025
5
కాకినాడ

డిప్యూటీ ఎంపిడిఒగా ఎవివిఎస్.మూర్తి



ప్రజాశక్తి - జగ్గంపేట

డిప్యూటీ ఎంపిడిఒగా ఎవివి.సత్యనారాయణ మూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేసిన సూర్యభాస్కరరావు పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆయనను ఉద్యోగోన్నతిపై ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయనను పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అభినందించారు.

బడి బ్యాగ్ భారం...

- -పుస్తకాల మోతతో విద్యార్థులు అవస్థలు
- -'నో స్కూల్ బ్యాగ్ డే'ను పాటించని ప్రయివేటు విద్యా సంస్థలు
- -పట్టించుకోని విద్యా శాఖ అధికారులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు బరువు భారంతో సతమతమవుతున్నారు. బండెడు బరువును మోస్తూ అనేకమంది అనారోగ్యాల పాలవుతున్నారు. పుస్తకాల బరువు తగ్గించాలని అనేక సంవత్సరాలుగా తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రైయివేటు యాజమాన్యాలు పట్టనట్లే వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కనీసం వారానికి ఒక రోజైనా 'నో బ్యాగ్ డే' అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు. ప్రతి శనివారం 'నో స్కూల్ బ్యాగ్ డే'ను పక్కాగా అమలు చేయాల్సి ఉన్నా విద్యాశాఖ అధికారుల సైతం పట్టించుకోని పరిస్థితి జిల్లాలో నెలకొంది.

నో స్కూల్ బ్యాగ్ డే విధానానికి తూట్లు

ఉమ్మడి జిల్లాలో సుమారు 1800 ప్రైయివేటు, కార్పొరేట్ పాఠశాలలున్నాయి. వీటిల్లో దాదాపు 3.20 లక్షల మంది విద్యార్థులు ఏటా చదువుతున్నారు. ఇక్కడ మాత్రం నో స్కూల్ బ్యాగ్ డే విధానానికి తూట్లు పొడుస్తున్నరన్న ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థి బ్యాగ్‌లో తాను చదివే పుస్తకాలు కంటే వర్క్ బుక్‌లు, ఇతర పుస్తకాల బరువు ఎక్కువవుతోంది. పాఠశాలకు వెళ్లినప్పుడు, వచ్చినప్పుడు ఈ బ్యాగులు వీపుపై భారాన్ని మోపుతూ వారిలోని పెరుగుదలను తగ్గిస్తున్నాయి. నో బ్యాగ్ డేతో పాటు విద్యార్థులకు భారం లేని విద్యను అందించేందుకు ఎన్‌సిఇఆర్‌టి మార్గదర్శకాలు జారీ చేసినా ఫలితం కనిపించడం లేదు. పుస్తకాల బ్యాగులు విద్యార్థుల బరువుతో సమానంగా ఉండడంతో వారిపై తీవ్ర అనారోగ్య ప్రభావాన్ని చూపుతున్నాయి. వారంలో ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా నిర్వహించాలనే ఆదేశాలు ఉన్నా అవేమీ అమలు కావడం లేదు. 2010 విద్యా సంవత్సరం కంటే ముందు పుస్తకాలు పెద్దవిగా ఉండడంతో వాటిని తగ్గించేందుకు కేంద్ర మానవ వనరుల శాఖ కొత్త సిలబస్‌ను తీసుకొచ్చింది. ప్రభుత్వ, ప్రైయివేటు పాఠశాలల్లో భాషా సంబంధించిన పుస్తకంతో పాటు పరిసరాల విజ్ఞానం మాత్రమే ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) బ్యాగ్‌ల భారం తగ్గించాలని తెలిపింది.

కానీ పలు ప్రైయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలు ఇవేమీ పట్టించుకోకుండా వాళ్ళ స్వలాభం కోసం పెద్ద ఎత్తున పుస్తకాలను కొనుగోలు చేయిస్తున్నారు. తమ విద్యా సంస్థల్లోనే పుస్తకాలను కొనుగోలు చేయాలని నిబంధనలు విధిస్తున్నారు. రూ.6 వేలు నుంచి మొదలుకొని రూ.20 వేలు వరకు పుస్తకాల ధరలు ఉంటున్నాయి. పెద్దఎత్తున వ్యాపారమయంగా మారిపోయింది. బ్యాగు బరువుపై ఎన్‌సిఇఆర్‌టి 4, 5 తరగతుల విద్యార్థులపై సర్వే చేయగా సాధారణంగా వీరి శరీర బరువు 18 కిలోల సగటున ఉండగా, ప్రభుత్వ బడుల్లో వీరు 10 నుంచి 12 కిలోల బరువుతో కూడిన పుస్తకాలు బ్యాగ్, ప్రైయివేట్, కార్పొరేట్ స్కూళ్లలో 14 నుంచి 16 కిలోల బరువుతో కూడిన పుస్తకాలు ఉంటున్నాయి. 8 నుంచి 10వ తరగతి విద్యార్థుల శరీర బరువు 40 నుంచి 50 కిలోలు ఉంటే వీరు బడులకు వెళ్లే సమయంలో 20 నుంచి 22 కిలోల బరువు గల బ్యాగ్‌లను మోసుకుని వెళుతున్నారు.

ఆనంద పాఠాలను బోధించాలి

నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు ఆనంద పాఠాలు బోధించేలా ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. ఉదయం నాలుగు తరగతుల్లో నీతి కథల బోధన, చిత్రలేఖనం, నైతిక విలువలు, సేవా కార్యక్రమాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలి. అనంతరం క్రీడలు, యోగాసనాలపై శిక్షణ ఇవ్వాలి. కథలు చదవడం, చెప్పడం, అనుభవాలు పంచుకోవడం, పొడుపు కథలు, పజిల్స్, సరదాగా ఆటలు ఆడించాలి. అలాగే పాఠశాలల్లో సాగు చేస్తున్న బడితోటలో పాదులు వేయడం, కలుపు తీయడం, పందిరి వేయడం, ఎరువులు వేయడం వంటి వాటిని అలవాటు చేయాలి. గ్రంథాలయాల్లో పుస్తకాలను ఎంపిక చేసుకుని చదవడం, వాటిపై చర్చించే అంశాలు నేర్పించాలి. ఆరోగ్య కార్యకర్తలు, మున్సిపల్, వ్యవసాయదారులు, తదితర పెద్దలను పిలిచి పిల్లలతో మాట్లాడించాలి. 1, 2 తరగతుల విద్యార్థులకు ఇంటి పని (హోంవర్క్) ఇవ్వకూడదు. జాతీయ విద్యా పరిశోధన మండలి సూచనల ప్రకారం 1, 2 తరగతులకు భాష, గణితం, 3, 4 తరగతులకు సామాన్య శాస్త్రం, గణితం తప్ప ఇతర సబ్జెక్ట్ పుస్తకాలు ఉండకూడదు. అదనపు పుస్తకాలు తీసుకు రావాలని యాజమాన్యాలు ఒత్తిడి చేయకూడదు.

నో బ్యాగ్ డే అమలుకు చర్యలు

'నో బ్యాగ్ డే' అమలకు ఇప్పటికే ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ, ప్రైయివేటు విద్యా సంస్థల్లో 'నో స్కూల్ బ్యాగ్ డే' అమలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం.

-పి.రమేష్, డిఇఒ, కాకినాడ జిల్లా.

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి

పేదలకు విద్యను దూరం చేస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - కాకినాడ

దేశంలో నూతన జాతీయ విద్యా విధానం పేదవారికి విద్యను అందని దాక్షగా మారుస్తుందని ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి అన్నారు. స్థానిక యుటిఎఫ్ హోంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయకపోయినా మన రాష్ట్రంలో అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారని విమర్శించారు. విద్య రంగంలో నూతన జాతీయ విధానం, మూడు సిల విధానం అమలవుతుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడం కోసం దేశంలో ఎస్ఎఫ్ఐ ఒకటే సమరశీల పోరాటం నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా రంగం కోసం ఎస్ఎఫ్ఐ కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరికం తగ్గిస్తామని చెప్పి పి-ఫోర్ విధానాన్ని ప్రవేశపెట్టి మొత్తం వ్యవస్థలను ప్రైయివేటుపరం చేయడం కోసం చూస్తుందని విమర్శించారు.

జిల్లా కమిటీలో పలువురి ఎంపిక

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీలోకి పలువురు ఎంపికయ్యారు. జిల్లా సహాయ కార్యదర్శిలుగా లోవరాజు(పిఠాపురం), అమృత(కాకినాడ), మణికంఠ (ప్రత్తిపాడు), జిల్లా కమిటీ సభ్యులుగా ఉదయ్ కుమార్(తుని), రవి(సామర్లకోట) ఎంపికయ్యారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీకాంత్, ఎం.గంగాసూరిబాబు తెలిపారు.

స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలి

ప్రజాశక్తి - పిఠాపురం

స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం పిలుపునిచ్చింది. సోమవారం స్థానిక పాడా కార్యాలయం వద్ద సిపిఎం మండల కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం పీడీకి వినతిపత్రం అంద జేశారు. ఈ సదర్భంగా సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేషాబాబ్జి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎవరైనా మీ ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టండని నారా లోకేష్ చెప్పడం జరిగిందని, కానీ నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రెండు కోట్లు పైబడి స్మార్ట్ మీటర్లు అమర్చాలని ఇపిడిసిఎల్‌కు ఆదేశాలు ఇచ్చిందన్నారు. విద్యుత్తు వినియోగదారులు అనుమ తి లేకుండా బిగించి వెళ్ళుతున్నారన్నారు. ఒక మీటరు ఖరీదు సింగిల్ ఫేజ్‌కి రూ.8 వేలు, 3 ఫేజ్‌కు రూ.17 వేలు ఖర్చును 92 నెలల వ్యవధిలో అదాని గ్రూపుకి ప్రభుత్వం చెల్లించాల్సి వుందన్నారు. ఆ భారాన్ని వినియోగదారులపై బిల్లులో భవిష్యత్‌లో మోపుతారన్నారు. కరెంటు కావల్సిన వారు రీఛార్జ్ చేయించుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందన్నారు. రీఛార్జ్ చేయించుకోకపోతే విద్యుత్ సరఫరా నిలిచి పోయే ప్రమాదం ఉంటుందన్నారు. పనిచేస్తున్న మీటర్లను తీసివేసి అధానీ సంస్థకు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందన్నారు. స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేసి ప్రజలపై విద్యుత్ భారాలు మోపరాదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి రాజు, కె.నాగేశ్వరరావు, కరణం విశ్వనాధం, జి.వీరబాబు, విఎస్.రెడ్డి, గోపాలకృష్ణ, శ్రీను, రాజు, సూరిబాబు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు శేషబాబ్జి

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొండబాబు

తప్పుడు రిజిస్ట్రేషన్లపై చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

నగర పాలక సంస్థ పరిధిలో గత ప్రభుత్వంలో తప్పుడు సర్వే నెంబర్లతో జరిగిన రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ వనమాడి కొండబాబు కలెక్టర్‌ను కోరారు. సోమవారం ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడీలపొర, పోర్టు పరిసర ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన భూములను గత ప్రభుత్వంలో కొందరు రాజకీయ నాయకుల కనుసన్నల్లో తప్పుడు పత్రాలను సృష్టించి తప్పుడు సర్వే నెంబర్లతో భూములను రిజిస్ట్రేషన్లు చేశారని అన్నారు. తిరిగి అవే దస్తావేజులను దర్జాగా బయటకి తిప్పుతూ అమాయక ప్రజలకు అంటకట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు చెందిన భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తప్పుడు సర్వే నెంబర్లతో భూము లను రిజిస్ట్రేషన్లు చేయించిన వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, నాయకులు వివై.ఏసుదాసు, తుమ్మల రమేష్, బచ్చు శేఖర్, కొల్లా బత్తుల అప్పారావు, పలివెల రవిఅనంతకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ డిమాండ్
కలెక్టరేట్ వద్ద ధర్నా, జిఒ ప్రతుల దగ్ధం

ప్రజాశక్తి - కాకినాడ

విద్యార్థుల స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను హరించేలా విద్యా శాఖ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. విద్యా శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ పాఠశాల విద్యా కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులతో విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారన్నారు. ఇది విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేందుకు వెళ్ళిన వారికి ఈ ఉత్తర్వులు ద్వారా అనుమతులు ఉండబోవని, దీని ద్వారా విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా విద్యార్థుల నోరు నొక్కే ప్రయత్నమేనని అర్థం అవుతుందన్నారు. ఇటువంటి వైఖరి సరైనది కాదన్నారు. విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపేవారన్నారు. ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెప్తున్న విద్యాశాఖ పిటిఎం పేరుతో చేసేందేమిటి అని ప్రశ్నించారు. ఎంఎల్ఎలు, వారి అనుచరులు పాఠశాలల్లోకి వచ్చి సమస్యలు చెప్పిన వారిని బెదిరించిన సంఘటనలు ఉన్నాయన్నారు. అటువంటి సమయంలో విద్యాశాఖ ఎటువంటి చర్యలు చేపట్టిందన్నారు. ఈ ఉత్తర్వులు ద్వారా ప్రయివేటు, కార్పోరేటు పాఠశాలల్లో విద్యా వ్యాపారాన్ని, అక్కడ జరిగే అరాచకాలను ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలు అడ్డుకొని, ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఈ ఉత్తర్వులు ద్వారా ఇక నుంచి ప్రయివేటు వారి వ్యాపారం, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుందన్నారు. దీంతో వారి దోపిడీ పెంచుకునేందుకు దోహదపడతాయన్నారు. ఇది ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించేలా ఉందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కావున విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి, పాఠశాలల్లో ప్రజాస్వామిక వాతావరణం ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీకాంత్, ఎం.గంగాసూరిబాబు జిల్లా నాయకులు సాయిత్, వాసు, చిన్ని, సిద్ధు, లోవరాజు, మణికంఠ, అమృత, ఉదయ్‌కుమార్, సంతోష్, గోపాల్, రాజేష్, విరెంద్ర, రాజు, అక్షిత, దేవి, భువనేశ్వరి, జ్యోతి, రాజీ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

సమస్యల పరిష్కారం కోరుతూ జర్నలిస్టుల నిరసన

ప్రజాశక్తి - కాకినాడ

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) పిలుపు మేరకు సోమవారం డిమాండ్స్ డే నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు కలెక్టరేట్‌కు చేరుకొని రాస్తారోకో చేపట్టారు. అనంతరం కలెక్టర్ షాన్‌మోహన్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్‌రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాల వైఖరి మారాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని జిఒలు విడుదల చేసినా అమలు చేయడం లేదన్నారు. అక్రిడేషన్లు ప్రతీ ఏడాది ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం ఉందని, ఆ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, వెంటనే అక్రిడేషన్ల జిఒ జారీ చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చేపట్టిన డిమాండ్స్ డేకు వైసిపి జిల్లా నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు ఎండి అధికార్, జి.శోభన్‌బాబు, డి.శ్రీధర్, పుర్రే త్రినాధ్, నానాజీ, బాబీ, సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, వివిధ నియోజకవర్గాలకు చెందిన యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో చేస్తున్న జర్నలిస్టులు

అథ్లెటిక్స్‌లో మాధవపట్నం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని మాధవపట్నం జడ్‌పి హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు సౌత్ జోన్ అథ్లెటిక్స్ స్టేట్ మీట్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ నెల 3వ తేదీన పెద్దాపురం మహారాణి డిగ్రీ కళాశా లలో జరిగిన పోటీల్లో హైస్కూల్ నుంచి పాల్గొన్న 9వ తరగతి విద్యార్థి డి.రాజేష్ 1000 మీటర్ల పరుగులో అండర్-18 కేటగిరీలో మొదటి స్థానంలోనూ, మరో విద్యార్థి ఎన్.యుగేష్ 400 మీటర్ల పరుగులో రెండో స్థానం దక్కించుకున్నాడు. ఎనిమిదో తరగతి విద్యార్థి ఆర్.పవన్‌గణేష్ జావెలిన్ త్రో విభాగంలో అండర్-14 కేటగిరీలో మొదటి స్థానాన్ని గెలుచుకున్నాడు. ఈ ముగ్గురు విద్యార్థులు ఈ నెల 9 నుంచి 11 తేదీ వరకు బాపట్లలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల హెచ్ఎం టి.మురళీ కృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.గోవిం దు తెలిపారు. విజేతలను డివైఇఒ నాయుడు వెంకటేశ్వరరావు, ఎంఇఒలు వై.రామకృష్ణయ్య, పి.పుల్లయ్య, ఎస్ఎంసి ఛైర్మన్ పాలిక వీరప్రకాష్, ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ప్రశాంత వాతావరణంలో జాతర

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని గాడిమొగ పంచాయితీ చినవలసల గ్రామంలో 4, 5, 6 తేదీల్లో నిర్వహించే మహాలక్ష్మి అమ్మవారి జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కాకినాడ రూరల్ సిఐ చైతన్యకృష్ణ అన్నారు. సోమవారం ఆయన చినవలసల గ్రామాన్ని కోరంగి ఎస్ఐ సత్యనారాయణతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలతో మాట్లాడుతూ గత ఏడాది జాతరలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది జాతరలో ఎటువంటి గొడవలు లేకుండా నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యలను సృష్టించే అవకాశం ఉన్న 18 మందిని ముందుగా గుర్తించి తహాశీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. పోలీసుల సూచనల మేరకు గ్రామస్తులు గుడి వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు.

నూకాలమ్మకు ఆభరణాల అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

విశాఖపట్నానికి చెందిన బండారు శ్రీనివాససత్యేంద్ర, పద్మజ నాయుడు దంపతులు సోమవారం మండలంలోని కాండ్రకోట గ్రామంలో ఉన్న నూకాలమ్మ అమ్మవారికి రజిత ఆభరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి రాంబాబు రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పండితులు దత్తుశర్మ వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పని చేయని ఫోన్లు వద్దు బాబోయ్

ప్రజాశక్తి - యంత్రాంగం

జగ్గంపేట పనిచేయని ఫోన్లు మాకొద్దు బాబోయ్ అంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు సిడిపిఒ కార్యాలయంలో సోమవారం అప్పగించారు. యూనియన్ పిలుపు మేరకు ప్రాజెక్ట్ పరిధిలోని గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు ఫోన్లను ప్యాక్ చేసి సిడిపిఒ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధి అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.రత్నం, సుజాత మాట్లాడారు. **పెద్దాపురం** స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు పనిచేయని ఫోన్లు మాకొద్దు అంటూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు దాడి బేబీ, ఎస్తేరురాణి మాట్లాడారు. అనంతరం ఫోన్లను సిడిపిఒ జి.ఉషకు అందజేశారు. అయితే వాటిని తీసుకునేందుకు ఆమె నిరాకరించడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు సిడిపిఒ కార్యాలయంలో ఫోన్లను వదిలేసి వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగమణి, స్నేహలత, కె.దేవి, టిఎల్.పద్మావతి, విజయలక్ష్మి, సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్ పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** రూరల్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తమ ఫోన్లను సిడిపిఒ కార్యాలయంలో అందజేశారు. ఈ సంద ర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు పి.వీరవేణి, ఎ.వీరమణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి టి.రాజా, యూనియన్ నాయకులు సత్యవేణి, రాజేశ్వరి, లక్ష్మి, తనుజ, వరలక్ష్మి, భవాని, అచ్చిరత్నం, నాగజ్యోతి, పాల్గొన్నారు. **పిఠాపురం** ప్రాజెక్ట్ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్య కర్తలు సెల్‌ఫోన్లను సిడిపిఒ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.పద్మ పాల్గొని మాట్లా డారు. ఈ కార్యక్రమంలో విజయ శాంత, బేబిరాణి, తులసివెంకటలక్ష్మి, పాల్గొన్నారు.

జగ్గంపేటలో అంగన్‌వాడీల నిరసన

పెద్దాపురంలో అంగన్‌వాడీల నిరసన

కాకినాడ రూరల్‌లో అంగన్‌వాడీల నిరసన

పిఠాపురంలో అంగన్‌వాడీల నిరసన

ప్రతిజ్ఞ చేస్తున్న రైల్వే ఉద్యోగులు, అధికారులు

పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి - సామర్లకోట

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యతని రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ అన్నారు. సోమవారం స్థానిక రైల్వేస్టేషన్లో స్వచ్ఛ అభియాన్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆగస్టు 15 నుంచి నిర్వహించే స్వచ్ఛ అభియాన్ కార్యక్రమాలను వివరించారు. రైల్వే స్టేషన్, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యతని అన్నారు. స్టేషన్‌లోని అన్ని కార్యాలయాల్లో స్వచ్ఛ అభియాన్‌పై అవగాహన కల్పిస్తూ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిబ్బందిచే స్వచ్ఛత అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి - తుని

పట్టణంలోని 5వ వార్డులో సోమవారం నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ నార్ల భువనసుందరి పరిశీలించారు. మెయిన్ రోడ్డులో ఇరువైపులా డ్రెయినేజీలపై ఉన్న స్లాబులను గమనించిన ఆమె వాటిని సిబ్బందితో తొలగించి, డ్రెయినేజీలో పేరుకుపోయిన పూడికను తీయించారు. వర్షం నీరు డ్రెయినేజీలోకి వెళ్ళకుండా చెత్త అడ్డుపడుతుందని, చెత్తను డ్రెయినేజీలో వేయకుండా చర్యలు తీసుకోవాలని వర్తకులకు సూచించారు. అనుమతి లేకుండా డ్రెయినేజీలపై స్లాబులు వేయరాదని వర్తకులకు తెలిపారు. ఈ పర్యటనలో కూటమి పార్టీల నాయకులు నార్ల రత్నాజీ, చందక భాస్కరరావు, అప్పలనాయుడు, తుట్ట గౌరీష్, ధనలకోట సత్యనారాయణ, వీరబాబు, ఉప్పరపల్లి బుజ్జి, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పూడికతీతను పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్

ఎంఇఒగా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండల విద్యా శాఖాధికారిగా కె.సతీష్‌బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పిఆర్ బాలుర ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఎంఇఒగా ఉద్యోగోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయులు

నేరాలు ఘోరాలు

యువతి మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక మెక్లారిన్ హైస్కూల్ ప్రాంగణంలో గుర్తు తెలియని యువతి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో త్రీ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహానికి శవ పంచనామా జరిపి పోస్టుమార్టానికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్య లేదా ఆత్మహత్య అనేది పరిగణలోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని బ్రహ్మపురి గ్రామంలో గత శనివారం మహిళ మెడలో బంగారు గొలుసు దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్ చేశామని కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా సోమవారం తెలిపారు. మంతెన సత్యనారాయణమ్మ మెడలో మూడు కాసుల బంగారు గొలుసును ఆలమూరుకు చెందిన వాసంశెట్టి వీరబాబు దొంగిలించుకుని పారిపోయడు. దీనిపై కేసు నమోదు చేసినామని వీరబాబు ను అరెస్ట్ చేసి, బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

మహిళపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని కూళ్ల గ్రామంలో ఇటీవల ఒక మహిళపై దాడి చేసిన వ్యక్తి ని అరెస్ట్ చేశామని కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా సోమవారం తెలిపారు. అన్నంపల్లి సరితపై ఆమె దగ్గర బంధువు నామాడి శాంతిరాజు, అతని తల్లి రామలక్ష్మి ఒక వివాదంలో డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేశారు. దీనితో వారి మధ్య గొడవ జరిగింది. శాంతిరాజు, రామలక్ష్మిలు సరితపై దాడి చేసి గాయపరిచారని దీనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనలో శాంతిరాజు ను అరెస్ట్ చేశామనీ కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఒక రేషన్ షాపులో ఎటువంటి అనుమతి లేకుండా విక్రయించేందుకు ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాలు ప్రకారం...మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన మద్దుల వెంకటేశ్వరావు తన కిరాణా షాప్ నందు రేషన్ బియ్యం విక్రయించేందుకు సిద్ధంగా ఉంచినట్లు వచ్చిన సమాచారంతో కిరాణా షాపును తనిఖీ చేసి 340 కేజీల కలిగి ఉన్న 15 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని భీమక్రోసుపాలెంలో గత నెల 29న అనిశెట్టి సుబ్బలక్ష్మి ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ సమయంలో వారిని రక్షించేందుకు వెళ్లిన పితాని చిన్నబాబు(52) గాయాలపాలయ్యాడు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో సోమవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సంఘటనలో తీవ్రంగా గాయపడిన చినబాబు మతికి సర్పంచ్ తదితరులు సంతాపం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఎంపిడిఒకు గాయాలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన ప్రమాదంలో కొత్తపేట ఎంపిడిఒ నరేష్‌కుమార్ గాయాలపాలయ్యారు. రాజమహేంద్రవరం నుంచి కొత్తపేటకు కారులో వస్తుండగా జొన్నాడ వద్ద సర్వీస్ రోడ్ల గుంతల్లో పడి డివైడర్ పైకి ఎక్కి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న ఆలమూరు ఎంపిడిఒ ఎ.రాజు సంఘ టన స్థలానికి చేరుకుని నరేష్‌కుమార్‌ను హాస్పటల్‌కి తరలించారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

ప్రజాశకి - పెరవలి

మండలంలోని కానూరులో విద్యుత్ షాక్‌కు గురై ఒక ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. గ్రామానికి చెందిన పల్లా దానయ్య (42) సోమవారం సమయంలో టివి కేబుల్ కట్టడానికి స్తంభం ఎక్కాడు. విద్యుత్ షాక్‌కు గురై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - దేవరపల్లి

జాతీయ రహదారిపై గౌరీపట్నం శివారు సమోసా రెస్టారెంట్ సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వారావుపేట పేపర్ మిల్లులో పని చేస్తున్న రాజమండ్రికి చెందిన చెలమశెట్టి సాయి నవీన్ (25) బైకుపై కొవ్వూరు వస్తుండగా ఒక లారీ వెనుక నుంచి వేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ బిఎన్.నాయక్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

వ్యక్తి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇనగంటివారిపేటకు చిటావూరి నాగేశ్వరరావు ఈ నెల 2న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇంటి వద్ద బైకు, సెల్ ఫోన్ వదిలిపెట్టి గోదావరి గట్టు వద్ద ఉన్న లంకాలమ్మ గుడి వద్ద కళ్ళజోడు వదిలి వెళ్లిపోయినట్టు ఆయన సోదరుడు పోసుబాబు ఫిర్యాదు చేశారు. సీతానగరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ముదునూరి' ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని చిన్నశంఖర్లపూడి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను ఎంఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్, వైసిపి నాయకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు చొప్పున రూ.60 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏపూరి రామారావు, ఎంపిటిసి సభ్యులు పిల్లా చిన్న, నాయకులు ముదునూరి సీతారామరాజు, బొల్లు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గడువులోపు పరిష్కారం తప్పనిసరి

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు గడువులోపు పరిష్కారాన్ని తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆలకించి, వారి అర్జీలపై సత్వర పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఆక్రమణల తొలగింపు, ఉపాధి కల్పన, తల్లికి వందనం, భూములు ఆన్‌లైన్, సదరమ్ సర్టిఫికేట్ల జారీ తదితర వ్యక్తిగత సమస్యలతో పాటు, ఆయా ఆవాసాల్లో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై 580 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో జెసి రాహుల్ మీనా, డిఆర్ఒ

అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ జె.మనిషా, సిపిఒ పి.త్రినాథ్, బిసి కార్పొరేషన్ ఈడి ఎ.శ్రీనివాసరావు, ఎస్ఎస్ఒ పిఒ వేణుగోపాల్, ఎస్‌డిసి జిజిహెచ్ ఎన్.శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక పాడా కార్యాలయంలో జరిగిన పిజిఆర్ ఎస్‌లో పాడా పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ అర్జీలను స్వీకరించారు. వివిధ అంశాలపై 74 అర్జీలు అందాయని ఆయన తెలిపారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడా ఎపీడీ వసంతమాధవి, కొత్తపల్లి, పిఠాపురం తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్‌లో ఆర్‌డిఒ శ్రీరమణి అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని 8 అర్జీలు వచ్చాయని ఆర్‌డిఒ తెలిపారు. ఆయా అర్జీలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రైతన్నలకు ఆర్థిక భరోసాను అందించే సహకార వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. సోమవారం స్థానిక ఫంక్షన్ హాల్ లో సహకార సంఘం త్రి మేన్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహకార వ్యవస్థ ఒడిదుడుకుల్లో ఉన్న సందర్భంలో చంద్రబాబునాయుడు నాబార్డు


ఛైర్మన్‌ను సత్కరిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

నిధులు ద్వారా సహకార సంఘాలకు పూర్వవైభవాన్ని తీసుకొచ్చారని ఆమె గుర్తు చేశారు. అనంతరం కమిటీ ఛైర్మన్‌గా సూతి అప్పలరాజు, డైరెక్టర్లుగా వైభోగుల సుబ్బారావు, కొప్పిశెట్టి సూరిబాబులతో ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా కృషి

ప్రజాశక్తి - కాకినాడ

సివిల్ సర్వీసులో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులు ఇప్పటినుండే కృషి చేయాలని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ సూచించారు. సోమవారం స్థానిక జెఎన్‌టియుకెలో ప్రారంభమైన దీక్షారంబ్ రెండు వారాల ఇండక్షన్ ప్రోగ్రాంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లేటెస్ట్ టెక్నాలజీలపై ఫోకస్ చేయాలని, భవిష్యత్తులో ఎఐ టెక్నాలజీకి తగినట్లుగా ఉద్యోగ అవకాశాల కోసం, సివిల్ సర్వీసెస్ సాధించడానికి ఇప్పటి నుంచే మంచి ప్రణాళికలు వేసుకుని కృషి చేయాలని సూచించారు. యువత స్మార్ట్ ఫోన్, చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా లైబ్రరీ, క్రీడా వసతులను వినియోగించుకుని భవిష్యత్తులో యూనివర్శిటీకి, భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ సిఎస్ఆర్ కె. ప్రసాద్,

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్.మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపల్స్ ప్రొఫెసర్ జివిఎస్ఆర్.దీక్షితులు, ప్రొఫెసర్ ఎం.స్వరూపారాణి, కో-ఆర్డినేటర్లు డాక్టర్ వి.జయప్రసాద్, డాక్టర్ ఎస్. సత్యవేణి పాల్గొన్నారు.

గొల్లప్రోలులో 30వ వరద వార్షికోత్సవం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

30 సంవత్సరాలుగా ఏలేరు వరద ముప్పుతో ఇబ్బంది పడుతున్నామని రైతులు వినూత్నంగా 30వ వరద వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ముప్పు సమస్యను పరిష్కరించమని మూడు దశాబ్దాలుగా కోరుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఇబిసి కాలనీకి వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులకు 30వ వరద వార్షికోత్సవం అంటూ స్వాగత బ్యానర్ కట్టి నిరసన వ్యక్తం చేశారు. ముప్పు సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈ ఏడాది కూడా ఇబిసి కాలనీ ముంపు భారిన పడుతుందని, అప్పుడు తమను పలకరించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు రావడం పరిపాటిగా మారిందని రైతులు అడపా అర్జున్, మొగలి జోగారావు, కడారి తిరుపతిరావు, పడాల సత్యనారాయణ, కడారి రామ్‌సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేస్తారు.

సామాజిక తనిఖీ గ్రామ సభ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పోలేకుర్రు గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ వెంటపల్లి నూకరాజు అధ్యక్షతన సోమవారం సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రిసోర్స్‌పర్సన్ కె.సత్తిరాజు గత ఏడాది కాలంలో గ్రామంలో జరిగిన ఉపాధి పనులు, పింఛన్ల పంపిణీ, పంచాయతీరాజ్ నిధులతో చేసిన పనుల తీరును పరిశీలన చేసి ఆ వివరాలను వెల్లడించారు. ఉపాధి పథకంలో జాబ్ కార్డుల జారీ, వర్క్ ఫైల్ నిర్వహణ, నేమ్ బోర్డుల ఏర్పాటు, పని డిమాండ్ దరఖాస్తుల స్వీకరణ వంటి అంశాలను పరిశీలన చేశామన్నారు. పని ప్రదేశాల్లో ఎక్కడ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయలేదన్నారు. ఒకటి రెండు చోట్ల పని కొలతలలో తేడాలు గమనించామని ఆయన వెల్లడించారు. పని అడిగినా ఇవ్వని కారణంగా ఇద్దరికి నిరుద్యోగ భృతి కోసం సిఫార్సు చేయాల్సి వచ్చిందని అన్నారు. పని పూర్తయిన తర్వాత కూలీల సంతకాలు, వేలిముద్రలు కొన్ని పనులలో తీసుకోకపోవడం గుర్తించామన్నారు. గుర్తించిన లోపాలను మండల గ్రామ సభ దృష్టికి తీసుకొస్తామని రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ సిహెచ్ఎన్. సత్యనారాయణ తెలిపారు. ఉపాధి హామీ పథకం పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ తేజస్వి, పరిశీలకులు డాక్టర్ శుభశ్రీ, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, నాయకులు వుంగరాల వెంకటేశ్వర రావు, దడాల బజ్జిబాబు, నిమ్మకాయ సత్యనారాయణ మూర్తి, వనమాడి రాంబాబు పాల్గొన్నారు.

2392 బంగారు కుటుంబాల దత్తత

ప్రజాశక్తి - పెద్దాపురం

సమావేశంలో మాట్లాడుతున్న చినరాజప్ప

నియోజకవర్గ పరిధిలో పి-4 పథకంలో ఇప్పటివరకు 2392 బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పలువురు ముందుకొచ్చారని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. సోమవారం స్థానికఆర్యవైశ్య సేవా సంఘ భవనంలో ఆర్‌డిఒ శ్రీరమణి అధ్యక్షతన విజన్ - 2047, పి-4 మార్గదర్శి బంగారు కుటుంబాలకు సంబంధించి నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు 2047 నాటికి పేదరికం లేని ఆదర్శ రాష్ట్రాన్ని నిర్మించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన పరిశ్రమల యజమానులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అంగీకరించారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, ఎంపిడిఒ డి.శ్రీలలిత, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు మట్టే శ్రీనివాస్, మొయిళ్ళ కృష్ణమూర్తి, నూనె రామారావు, పలు పారిశ్రామిక సంస్థల అధిపతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఘనంగా సిఎం పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - యానాం

మల్లాడి అభిమాన సంఘం, ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుదుచ్చేరి సిఎం ఎన్.రంగస్వామి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ఓల్డ్ ఏజ్ హోంలో కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు, ఆసుపత్రిలో రోగులకు, కోరంగి అనాధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లాడి శామ్యూల్, యానాం మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెండెం సూర్యప్రకాష్, యానాం రిటైర్డ్ సిఐ గూటం శివగణేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సీఎం రంగస్వామికి ఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు.

కబ్జా భూములు స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గ పరిధిలో కబ్జాకు గురియైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని విసికె పార్టీ కార్యదర్శి మెల్లం చిన్నా, ఆర్ఎల్‌వి జననాయగా పెరవై పార్టీ ప్రెసిడెంట్ సబ్బతి శ్రీనివాసరావు కోరారు. సోమవారం ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ ఆర్ఎఒ, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్‌ను వారు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, దేవదాయ శాఖ భూములను కొందరు కబ్జా చేశారని, ఆయా భూములపై సర్వే చేయించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దరియాలతిప్ప, సీతారామ నగర్, బాలయోగి కాలనీ పెద్దలు కమిడి బాలయోగి, గిడ్ల వెంకన్న, కర్నీడి అప్పారావు, రేవు కుటుంబరావు, మెల్లం నాగేంద్ర, గిడ్ల శ్రీను, ఇసుకపట్ల బ్రహ్మం పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై సిపిఎం ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే అనర్థాలపై సిపిఎం ఇంటింటా ప్రచారం నిర్వహించింది. సోమవారం మండలంలోని నాగులపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు ఇబ్బందులు ఉంటాయని, రీఛార్జ్ అయిపోతే తిరిగి విద్యుత్ పునరుద్ధరణకు అధిక సమయం పడుతుందని వివరించారు. స్మార్ట్‌మీటర్లను అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.అప్పారెడ్డి, కె.నాగేశ్వరరావు, కెవిబి.సత్యనారాయణ, సిహెచ్. సాంబశివ బి.గంగాధర్‌రావు పాల్గొన్నారు.

శృంగధారలో కాల్పుల కలకలం

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని శృంగాధార గ్రామంలో భార్య భర్త ఇరువురిని ఒక వ్యక్తి నాటు తుపా కితో కాల్పులకు తెగబడ్డాడు. గాయపడిన బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు అన్నవరం పోలీసులు తెలిపారు. ఈ కాల్పులకు సంబంధి చిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం అర్ధరాత్రి శృంగాధార గ్రామానికి చెందిన కాకూరి చంద్రయ్య, సూర్యా వతి దంపతులు తమ ఇంటి వద్ద ఉండగా అదే గ్రామానికి చెందిన మణికుమార్ అలియాస్ గబ్బర్‌సింగ్ అక్కడికి వెళ్లి నాటు తుపాకితో వారిపై కాల్పులు జరిపాడు. వెంటనే బాధితులని ఆస్పత్రికి తరలించారు. ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టామని ఎస్ఐ హరిబాబు తెలిపారు.

కమిటీలో ప్రసాద్‌కు స్థానం

ప్రజాశక్తి - కిర్లంపూడి

జగ్గంపేట నియోజక వర్గ అభివృద్ధి కమిటీలో మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన ప్రసాద్ ఎంపికయ్యారు. సోమవారం ఇర్రిపాకలో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో అభివృద్ధి కమిటీకి ప్రసాద్‌ను ఎంపిక చేసినట్లు ఎంఎల్ఎ నెహ్రూ ప్రకటించారు.

ప్రకటన

IN THE COURT OF THE VII ADDL. DISTRICT AND SESSIONS JUDGE : PEDDAPURAM

G.O.P. 66/2025

Between:
Smt. Nethula Bindu Priya, W/o. (Late) Lindon Johnson Daniel Sahayam, 38 years, House Wife, D.No.3-11-48/A, Christianpeta, Opp Police Station, Peddapuram, Kakinada Dist. ...Petitioner
and
NIL ...Respondent

ఇందు మూలముగా పై నంబరు లో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయునది ఏమనగా, ఈ నెంబరు పిటీషన్ లోని మైనర్ అయిన Nethula Lenin Eric గురించి దాఖలుచేసిన పిటీషన్‌లో ఎవరికైన ఎట్టి అభ్యంతారాలు మరియు ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారి ముందు **ది.18-08-2025 సంవత్సరం తేదీన ఉదయం 10.30** గంటలకు వాయిదా అయి ఉన్నది. కావున ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తూ పిటీషనర్ గార్డియన్‌గా ఉండకూడదని ఎవరికైన అక్షేపణలు ఉన్న యెడల **ది.18-08-2025 తేది ఉదయం 10.30 గంటలకు** మీరు గాని, మీ ప్లీడరు ద్వారా గాని తెలియపరచుకొనవలెను, లేని యెడల మీ పరోక్షముందు తీర్మానించబడును.

నూతలపాటి రాజశేఖర్, బడుగు బాబూ రాజేంద్రప్రసాద్,
పెద్దాపురం ది.04-08-2025 అడ్వకేట్స్, కాకినాడ. సెల్: 93902 15389

వేలం ప్రకటన

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ

E.P.No.116/2023 in O.S.No.97/2020

Between:
గుబ్బల సత్యనారాయణ ...DHr
మరియు
టేకుమూడి సూర్య భాస్కరరావు ..JDr

పై నెంబరు అమలు గ్రంథములో JDr వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలపు యిస్తేహార్లు షరతులకు లోబడి ది.**18-08-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: East Godavari District, at present Kakinada District, Kakinada Rural Mandal, Sarpavaram Sub-Registry, Ramanayyapeta Panchayat area, Gaigolupadu Village, old S.No.224/1, R.S. No.226/3, site to an extent of 149.47 sq.yds. situated within the following boundaries:
East: 24.6 feet - Property of Chandagiri Rammohan Rao, **West:** 28 feet - Road, **North:** 52 feet - Property of Anusuri Bhushanam, **South:** 50.6 feet - Property of Reddy Nagamani.
The above property with all easementary rights.
DHr Value: Rs.25,00,000/-
Amin Value: Rs.25,00,000/-, JDr Value: Not given

SK.అమీర్ జాని
అడ్వకేట్, డో.నెం.46-8-15/14, జగన్నాధపురం, కాకినాడ, సెల్: 8688789014

ఎరువులు, విత్తన కొరతపై చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో ఎరువులు, విత్తనాలు కొరతపై చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు కలెక్టర్‌ను కోరారు. సోమవారం వైసిపి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో పలువురు నేతలు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు సరఫరాలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు నీటి కొరత నివారించి ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీలు వంగా గీత, తోట

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న వైసిపి నేతలు

నరసింహం, మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

తల్లిపాల వారోత్సవాలపై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

గొల్లప్రోలు స్థానిక ఎస్‌సి పేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మానసదేవి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక క్లస్టర్ ఆసుపత్రిలో బాలింతలకు అవగాహన కార్యక్రమం జరిగింది. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఎన్.ఉమాదేవి, ఎండి.సుల్తానాబీబీ, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వెంకటరత్నం, డాక్టర్ వరలక్ష్మి తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **కిర్లంపూడి** మండలంలోని కిర్లంపూడి, వీరవరం పిహెచ్‌సి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడమే కాకుండా, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని అవగాహన కలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సాయి హేమాంజలి, డాక్టర్ స్వాతి, సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు బూసమ్మ, చంద్రకళ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఒ పర్యటన

ప్రజాశక్తి - రౌతులపూడి

సబ్ ప్లాన్ ఏజెన్సీ ప్రాంతంలోని సర్లంక, అనకాపల్లి జిల్లాల అటవీ సరిహద్దు ప్రాంతాలను డిఎఫ్ఒ శ్యామ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రేంజర్ దుర్గారాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

My Old Name is MUHAMMAD ABDUS SAMI, S/o. Puvvada Veerabhadra Rao. My changed name is **PUVVADA KESAVA SATEESH,** S/o. Puvvada Veerabhadra Rao. Since today onwards. Iam calling as **PUVVADA KESAVA SATEESH,** S/o. Puvvada Veerabhadra Rao.

MUHAMMAD ABDUS SAMI
D.No. 2-14, Peda Bhimpalli Village
Indukuru Gram Panchayathi
Devipatnam Mandal, A.S.R.District
Cell: 94941 55313

CHANGE OF SURNAME

I, **PATTA SATISH**, S/o. Patta Musalayya, R/o. D.No.47-1-22, Kondababu Colony, Jagannadhapuram, Kakinada (Urabn) - 533 002, Kakinada District, Andhra Pradesh, is the biological father of **PANTHADI SATWIK** (Old name). I wish to change the Surname of my son as he is minor, from **PANTHADI SATWIK** (old name) to **PATTA SATWIK** (new Name). This is for all future purposes.

ప్రకటన

పి.రాయవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.నెం.ER-169 తరపున సంఘ CEO వ్రాసుకున్న విన్నపములు. పిఠాపురం మండలం, రాపర్తి గ్రామానికి చెందిన వీరంరెడ్డి పవన్, s/o. వీర వెంకటరమణ అను వారికి పి.రాయవరంPACS నందు రైతు నేస్తం నిమిత్తం అప్పు దరకాస్తు పెట్టి ఉన్నారు. వారికి పిఠాపురం సబ్ రిజిస్ట్రరీ ఆఫీసులో **తేదీ 18-06-2009** రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ **నెం.1975/2009** ఒరిజినల్ డాక్యుమెంట్‌ను రాపర్తి అతని ఇంటి వద్దనుండి **22-05-2025**న జిరాక్స్ నిమిత్తం పిఠాపురం బయలుదేరి వెళ్ళగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. చుట్టుప్రక్కల ఎంత వెతికినను దొరకలేదు. పిఠాపురం పోలీస్ వారికి రిపోర్ట్ ఇచ్చియున్నారు. ఇతనికి PACS పి.రాయవరం నందు లోను ఇచ్చుటకు ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల 7రోజులలోఈ క్రింది అడ్రసుకు పి.రాయవరం PACS వారికి తెలియజేయగలరు.

కురాకుల వీర్రాఘవ
ముఖ్య కార్యనిర్వాహణాధికారి, పి.రాయవరం PACS

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP.5/2022 OS.259/2003

గండి సత్యవతి ... DHR
మరియు
గుబ్బల లక్ష్మీ సుహాసిని కుమారి ... JDR
To
గుబ్బల లక్ష్మీ సుహాసిని కుమారిW/o సత్యన్నారాయణ, 1-350/8, మునసుబుగారి వీధి, చీడిగ

పై నెంబరు EP గ్రంథములో డిక్రి హోల్డరు తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం తాలూకు ఆస్తిని వేలం వేయించమని కోరి నందున సదరు వేలపు షరతులను నిర్ణయించుటకు గాను **ది.14-08-25**న **ఉదయం10.30ని॥లకు** హాజరయి మీ అభ్యంతరములను తెలియ చేయవలెను. లేనియెడల పై EP గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
బి.సూర్యనారాయణ
రామచంద్రపురం DHR అడ్వకేట్
4-8-2025 రామచంద్రపురం

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS.No.321/2009

Pulapa Sunitha D/o.Sriniva, R/o.Pochavaram, Tallapudi Mandal, E.G.Dt. ...వాది
Pulapa Sreenivas and Others ...ప్రతివాదులు
D7. Vakkantula Suranna Ratnam, D/o.Narendra, H/o.Rulla Subba Rao, Kumaradevam, Vovvuru Mandal.
D8. Vakkantula Mery Ratnam, D/o. Narendra, H/o. Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.
D9. Vakkantula Sharoon Ratnam, D/o.Narendra, H/o. Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.

వాయిదా తేది.13-08-2025

పై నెంబరు దావాలోని 7 టు 9 ప్రతివాద్లు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారాన దావా సమనులు పంపినాము. వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

K.S.RAGHAVULU
Advocae
13-11-14/6,Kovvur,W.G.Dt.
Cell.9441116118

మహారాజశ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో

IP.No. 19/2024

Between:-
తిక్కిరెడ్డి వెంకటేష్ S/o. రాజమకృష్ణ, మహిపాలవీధి, అమలాపురం. ...పిటిషనర్
మరియు
బెండా సతీష్ S/o. చినబాబు,గోపవరం, ఉప్పలగుప్తం మండలం,Dr.B.R.A కోనసీమ జిల్లా.(R-15) ...రెస్పాండెంట్

పై నెంబరు కేసులో R-15 అయిన మీకు అమలాపురం సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి ఉత్తర్వులు ప్రకారం మీ హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నారు. మీ హాజరు కొరకు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి ఉత్తర్వులు ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. వాయిదా **ది.12-08-2025** అయివున్నది. ఆ తేదిన ఉదయం **10.30ని॥లకు** పై కోర్టులో మీరు కాని మీ ప్లీడరుగారి ద్వారా గాని హాజరు కానిచో మీకు పరోక్షముగా తీర్పుయివ్వడం జరుగునని ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

వాయిదా.12-08-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి)
పి.తమ్మేశ్వరరావు
అడ్వకేట్, అమలాపురం

మహారాజశ్రీ 1వ అదనపు జ్యుడీషియల్ పస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టు పెద్దాపురం

OS.No.119/2023

బిట్వీన్:-
కెనరా బ్యాంక్ దివిలి శాఖ Rep by బ్రాంచ్ మేనేజర్ ...వాది
మరియు
కూరాకుల వీర మణికంఠ & 2 Others ...ప్రతివాదులు
To
కూరాకుల క్రాంతి D/o.(late) రాంబాబు. డోర్‌నెం.9-6/1 మధ్య వీధి రామాలయం, విరవాడ విలేజ్, పిఠాపురం ...3వ ప్రతివాది

పై వాది ధాఖలు చేసిన పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచ్నురు. పై నెంబరు దావా **ది.21-08-2025** వాయిదా అయి ఉన్నది. కావునా వాయిదా తేదీన పైన తెల్పిన కోర్టు వారి ఎదుట ఉదయం **10.30ని॥లకు** స్వయంగా కాని వకీలు ద్వారా కాని హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను లేని యెడల పై దావా మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పెద్దాడ రవికుమార్
అద్వకట్,
పెద్దాపురం

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 145/2025

నక్కా పుల్లయ్య ..వాది
వర్సస్
అల్లు రవికుమార్ వగైరాలు ..ప్రతివాదులు
To,
ప్రతివాదుల చిరునామా
D1)అల్లు రవికుమార్ తండ్రి వెంకటేశ్వరరావు, వయస్సు సుమారు 50 సం.లు, హిందూ, వ్యవసాయం,డోర్ నెం 42-8-54, రాజమండ్రి టౌన్, ఈస్ట్ గోదావరి జిల్లా.
D3)సబ్బరపు రామారావు తండ్రి వెంకటేశ్వరరావు, వయస్సు సుమారు 48 సం.లు, హిందూ, వ్యవసాయం,డోర్ నెం 42-8-54, రాజమండ్రి టౌన్, ఈస్ట్ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ : 22-08-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 04-08-2025 ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వర రావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు,ప్రకాశం జిల్లా.